సూర్య

సన్మానం పొందడంలో గొప్పతనం లేదు. దానిని పొందడానికి నీకున్న అర్హతలోనే గొప్పతనం ఉంది.
**–అరిస్టాటిల్**

అర్హత విశ్వాసాన్ని పెంచితే, విశ్వాసం ఉత్సాహాన్ని పెంచుతుంది. ఉత్సాహంతో ప్రపంచాన్నే జయించవచ్చు. **– కేటింగ్ హాన్**

ఏ పదవి లేకుండా అర్హత జీవించగలదు. అర్హత లేకుండా ఏ పదవి ఉండదు. **–రోచ్ ఫోకాల్డ్**



ఫుడ్ డెలివరీకి లేదా సెల్ఫ్ పికప్ ఆప్షన్‌ను ఎంచుకునే వీలుంది. రెస్టారెంట్ ఆహారం, ధరలు, సర్వీస్, నాణ్యతపై కస్టమర్ తన ఫీడ్‌బ్యాక్ / రేటింగ్స్ ఇవ్వవచ్చు.

ఆనంద్ ఓ టెక్నికల్ కంపెనీలో ప్రాజెక్ట్ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. పనిపూర్తిచేసి ఏ అర్ధరాత్రికో ఇంటికి చేరతాడు. ఆ సమయంలో అతనికి వంటచేసుకోవడం కుదరనిపని. అంత అలసటలోనూ దగ్గర్లోని హోటల్‌కో, రెస్టారెంట్‌కో వెళ్లాల్సిందే. అలాగే చదువునిమిత్తం నగరాలకు వచ్చిన విద్యార్థులు రోజూ తమ చేతివంట తిని తిని బోర్ కొడుతుంది. ఇంకా అనుకోని వేడుకలను జరుపుకోవాలనుకున్నప్పుడు కూడా వీరు హోటల్స్‌నే ఆశ్రయిస్తుంటారు. ఇలా నేడు రకరకాల కారణాలతో రెస్టారెంట్ భోజనాలకు అలవాటు పడ్డారు జనం. అయితే ప్రస్తుతం వీటిని ఆరగించాలనుకున్నప్పుడు నగరంలో ఉన్న రెస్టారెంట్‌కు వెళ్లనక్కర్లేదు. మీరు కోరుకున్న భోజనం మీ ఇంటివద్దకే వచ్చేస్తుంది. ఆన్‌లైన్‌లో ఆర్డర్‌ఇచ్చిన మరు క్షణమే మీరున్న చోటుకి ప్రత్యక్షమవుతుంది. ఇంతకు ముందు విదేశాల్లో, ఢిల్లీ, ముంబయి వంటి మహానగరాల్లో ఉన్న ఈ ఆన్‌లైన్ ఫుడ్ సర్వీస్ పోర్టల్‌ను నేడు హైదరాబాద్‌లోకూడా ప్రవేశించింది. కొత్త ట్రెండ్‌ను ఆహ్వానించే యువత ఈ పద్ధతిని ఎంతగానో ఇష్టపడుతున్నారు.

# క్లిక్ చేస్తే... క్షణాల్లో రెడీ

ఈ రోజుల్లో గ్రామాల నుంచి, పట్టణాల నుంచి మహానగరాలకు చదువు నిమిత్తం, ఉద్యోగాల నిమిత్తం వచ్చేవారి సంఖ్యపెరిగింది. అలాగే చేసే ఉద్యోగాలు కూడా వేళాపాలా లేకుండా తయారయ్యాయి. ఇలాంటి బిజీ జీవితంలో కనీసం ఇంట్లో వంట తయారుచేసుకోవడానికి కూడా సమయం సరిపోవడం లేదు. మరి అలాంటప్పుడు తమకు నచ్చిన ఫుడ్‌ను ఇంట్లో తినాలంటే...ఇలాంటి ఆలోచనల ప్రతిరూపమే ఆన్‌లైన్ ఫుడ్ సర్వీస్ పోర్టల్. హైదరాబాద్‌కు



చెందిన మొట్టమొదటి సమగ్ర ఆన్‌లైన్ ఫుడ్ సర్వీస్ పోర్టల్ www.ramnee.com ప్రారంభమైంది. ఎలాంటి అదనపు రుసుములు లేకుండానే, కావాల్సిన ఆహారాన్ని ఆర్డర్ చేసేందుకు , ఈవెంట్స్ ప్లాన్ చేసుకునేందుకు, రెస్టారెంట్‌లలో టేబుల్స్ బుకింగ్ చేయడానికి ఈ పోర్టల్ ఓ కస్టమర్‌కు వీలు కల్పిస్తోంది.

**సమయం, సందర్భం ఏదైనా :** ప్రాజెక్ట్ పని పూర్తి చేసి అర్ధరాత్రి పూట ఇంటికి చేరే టెక్నికల్ ఉద్యోగికి, రొటీన్ వంటపని నుంచి కాస్తంత వైవిధ్యాన్ని కోరుకునే గృహిణికి, అప్పటికప్పుడు అనుకుని చేసుకునే వేడుకలకు, చదువుకునేందుకు ఒక్క చోటుకు చేరిన విద్యార్థులు...ఇలా సమయం ఏదైనా, సందర్భం ఏదైనా భోజనం మాత్రం రెడీ. కస్టమర్లకు ఇంటివద్దే డోర్ డెలివరీ చేసేందుకు వీలుగా ఈ పోర్టల్ జంటనగరాల్లో 600 రెస్టారెంట్‌లతో ఒప్పందాన్ని కలిగి ఉంది. కోరుకున్న రెస్టారెంట్‌నుంచి నచ్చిన ఆహారాన్ని ఈ వెబ్‌సైట్‌ద్వారా ఇంటివద్దకే రప్పించుకోవచ్చు.

**ఉపయోగపడతాయి :** ప్రస్తుత రోజుల్లో ఇలాంటి కొత్త తరహా వెబ్‌సైట్లు నగర వాసులకు, విద్యార్థులకు, ఉద్యోగస్తులకు బాగా ఉపయోగపడతాయని కొంతమంది విద్యార్థులు చెబుతున్నారు. 'నేటి రోజుల్లో తీరికగా భోజనం తయారుచేసుకోవడానికి కూడా సమయం సరిపోవడం లేదనేది వాస్తవం. మరి అలాంటప్పుడు మనకు నచ్చిన ఆహారాన్ని తినడం కూడా గగనం అయిపోతోంది. ఆ సమయానికి దొరికన వాటితో సరిపెట్టుకుంటున్నవారు చాలామంది ఉన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు, నైట్ షిఫ్ట్ చేసే కార్పోరేట్ ఉద్యోగులు ఇలాంటివి ఎంతగానో ఉపయోగపడతాయి. అలాగే నేడు భార్యాభర్తలిద్దరూ ఉద్యోగం చేయడం సర్వసాధారణ విషయం అయిపోయింది. అలాంటివారికి కూడా ఇవి ఉపయోగపడతాయి. అలాగే మాలాంటి వారు ఎప్పుడు వేడుక చేసుకుంటామో తెలియదు. అందరం ఓకే అనుకున్నప్పుడే అనుకోకుండా పార్టీలకు చేసుకోవాల్సి వస్తుంది. అలాంటప్పుడు ఎక్కడో ఉన్న రెస్టారెంట్‌లకు వెళ్లకుండానే మనం ఉన్నచోటుకే కోరుకున్న ఫుడ్‌ను ఆర్డర్ ఇవ్వవచ్చు' అని హైదరాబాద్‌లో చదువుతున్న నరేష్ తెలిపాడు.



**చాలా కొత్తగా ఉంది :** ఇలాంటి తరహా ఇంతకు ముందు ఉన్నా అవేవీ వీటి సాటిరావని, ఈ పద్ధతి మరింత కొత్తగా ఉందని పలువురు భావిస్తున్నారు. 'ఇంతవరకు మనకు కావలసిన జంక్‌ఫుడ్‌లను మాత్రమే ఆర్డర్ ఇచ్చేందుకు వీలుంది. కానీ నేడు నచ్చిన ఆహారం ఏదైనా సరే ఆర్డర్ ఇవ్వవచ్చు. అనుకోకుండా అతిథులు వచ్చినప్పుడు అప్పటికప్పుడు వండడం కన్నా బయటకు వెళ్లకుండానే ఆర్డర్ ఇచ్చే సౌకర్యం ఉండటం నాకు ఎంతో నచ్చింది. నేనూ మావారూ ఇద్దరం ఉద్యోగాలు చేస్తుంటాం. అందువల్ల ఒక్కోసారి ఇద్దరూ అలసిపోయి ఇంటికి రావడం వల్ల భోజనం తయారుచేసుకోవడానికి శరీరం సహకరించదు. అలాంటి సమయంలో ఒకే క్లిక్‌తో కోరుకున్న భోజనం వచ్చే ఏర్పాటుచేసుకోవచ్చు. ఈ పద్ధతి చాలా కొత్తగా ఉంది' అని కార్పోరేట్ కంపెనీలో పరిచేస్తున్న నర్మద అన్నారు.

**ఎలాఅయినా చెల్లించవచ్చు :** ఈ వెబ్‌సైట్‌లో ఆర్డర్ ఇచ్చిన తర్వాత బిల్‌ను చెల్లించేందుకు అనేక ఆప్షన్‌లను ఈ సంస్థ అందుబాటులో ఉంచింది. అలాగే నగరంలోని అన్ని ప్రముఖ రెస్టారెంట్‌లనుంచి ఆర్డర్ ఇచ్చేందుకు వీలుంది. ఎల్లో చిల్లీ, హైదరాబాద్ హౌజ్, ఒప్రిస్, సబ్ వేలాంటి హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ రెస్టారెంట్లు www.ramnee.com లో లిస్ట్ అయ్యాయి. క్రెడిట్ కార్డ్, డెబిట్‌కార్డ్, పే పాల్, క్యాష్ ద్వారా కస్టమర్ ఆర్డర్ మొత్తాన్ని చెల్లించవచ్చు. ఈ సైట్‌లో పలు రెస్టారెంట్‌లు 5 శాతం డిస్కౌంట్‌ను కూడా అందిస్తున్నాయి. ఆర్డ ర్ బుక్‌చేసిన తరువాత, తాజా పరిస్థితిని ఎప్పటికప్పుడు పోర్ట ల్‌లో ట్రాక్ చేయవచ్చు. ఈ పోర్టల్‌లో ఇంకా మనం ఆర్డర్ ఇచ్చిన ఆహారం గురించి వివరించవచ్చు. అవి బాగున్నాయా, లేదంటే అందు లో లోపం ఏమిటి, మీరు ఆ రెస్టారెంట్‌కు ఎలాంటి సలహాలు ఇవ్వద లచుకున్నారు...ఇలాంటి విషయాలన్నీ ఇందులో తెలపవచ్చు. అలాగే పండుగ సమయంలో, ప్రత్యేక సందర్భాలలో మీకు ఎలాంటి రుచులు కలిగిన ఆహార పదార్థాలు కావాలోకూడా తెలియపరచ వచ్చు.

**కస్టమర్లు పొందే సేవలు :** ఇందులో కస్టమర్‌లకు అనేక సేవలు పొందవచ్చని నిర్వాహకులు అంటున్నారు. ఈ వెబ్‌సైట్‌నుంచి కొన్ని ఉచిత సేవలు కూడా ఉన్నాయి. ఆర్డర్ ఇచ్చిన తర్వాత కస్టమర్ చెల్లించేది కేవలం ఆహారానికే. మిగతా ఛార్జీలకు మినహాయింపు ఉంది. ఇందులో అన్ని రకాలయినా ఆహారపదార్థాలను ఆర్డర్ ఇవ్వవచ్చు. ఇండియన్ ఫుడ్‌నుంచి విదేశీ ఆహారపదార్థాల వరకు ఇందులో సౌకర్యం ఉంది. వెజిటేరియన్ లేదా నాజ్ వెజిటేరియన్ ఆహారం పొందవచ్చు. ఇందుకోసం హైదరాబాద్ వ్యాప్తంగా మల్టీక్యుజిన్ రెస్టారెంట్లతో ఒప్పందం కుదుర్చుకున్నారు నిర్వాహకులు. అలాగే సూప్స్, స్టార్టర్స్, ప్రధాన ఆహారం ( కంప్లీట్ మీల్) ఎంచుకునే వీలు. ఫుడ్ డెలివరీకి లేదా సెల్ఫ్ పికప్ ఆప్షన్‌ను ఎంచుకునే వీలుంది. రెస్టారెంట్ ఆహారం, ధరలు, సర్వీస్, నాణ్యతపై కస్టమర్ తన ఫీడ్‌బ్యాక్ / రేటింగ్స్ ఇవ్వవచ్చు. ఇంకా ఆయా రెస్టారెంట్ల వీడియో ఇంటర్వ్యూలు, ఫోటో గ్యాలరీ, మెనూ కార్డులను ఈ పోర్టల్‌లో చూసే సౌకర్యం ఉంది.



కాలంతోపాటే అనేక రకాల ట్రెండ్‌లు, పద్ధతులు వస్తుంటాయి. ఏకాలనికి అవి కొత్తగా ఉంటాయి. అంతేకాకుండా ఆకాలంలోని జనజీవనానికి ఎంతోకొంత ఉపయోగపడుతాయన్నది నిజం. అలాగే ఇప్పుడు కొత్తగా వచ్చిన ఈ ఆన్‌లైన్ ఫుడ్ ఆర్డర్‌కూడా నగర జనాభాకు తప్పకుండా నచ్చుతుందని నిర్వాహకులు తెలియజేశారు. ఇంకా ఇప్పటికీ మనదేశంలోని ఢిల్లీ, ముంబయి వంటి మహానగరాల్లో విజయవంతమైన ఈ ట్రెండ్ మన హైదరాబాద్‌లోకూడా విజయఢంగా మోగిస్తుందని, వారు కోరిన వెంటనే సకాలంలో అందించి వారి మన్నలను పొందుతుందని వారు ఆశాభావం వ్యక్తంచేశారు. ఏది ఏమైనా మన ఇంటి ముంగిటకే ప్రముఖ రెస్టారెంట్ భోజనం వస్తుంటే ఎవరు మాత్రం వద్దంటారు. ఇంట్లోనే కూర్చొని ఎంచక్కా నచ్చిన ఫుడ్‌ను ఆరగించేందుకు ఆసక్తి కనబరుస్తారు. ■



## అన్ని వివరాలు పొందవచ్చు

"హైదరాబాదీల ఆహార సంబంధిత అవసరాలన్నింటికీ www.ramnee.com ఒక వన్‌స్టాప్ షాప్. ఈ వెబ్‌సైట్‌తో టైఅప్ కలిగిన రెస్టారెంట్ల వివరాలు ఈ వెబ్‌సైట్‌లో ఉంటాయి. వంటకాలు, ప్రాంతాలు, ఫుడ్ రివ్యూస్, మెనూలు, ధరలు ఇలా అన్ని వివరాలనూ వెబ్‌సైట్ ద్వారా పొందచ్చు. కస్టమర్ ఆన్‌లైన్ ద్వారా లేదా ఫోన్ ద్వారా కావాల్సిన ఆహారాన్ని ఆర్డర్ చేయవచ్చు. తక్షణ వివరాలు వెల్లడించేందుకు కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ లైవ్ చాట్‌లో అందుబాటులో ఉంచారు. ఈ సేవలన్నింటినీ కస్టమర్లు ఉచితంగా పొందవచ్చు" అని సంస్థ ఎండీ రాము పూన్జోలాయ్ అన్నారు.





# 'అవతార్' స్టయిల్!

ఫ్యాషన్ రంగంలో ఇప్పుడు అవకాశాలు ఎక్కువయ్యాయి. దాంతో పలువురు ఈ రంగంలోకి అడుగుపెట్టేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు. ఇందులో రాణించాలంటే సృజనాత్మకత ఉండాల్సిందే. క్రియేటివిటీ లేనివారికి ఇక్కడ స్థానం లేదు. ఇతర రంగాలతో పోల్చితే ఫ్యాషన్ రంగంలో చదువుతో పాటు తెలివితేటలు తప్పనిసరిగా ఉండాలి. డిజైనింగ్‌ను తమ వృత్తిగా మార్చుకునేందుకు నేడుపలువురు యువతీ యువకులు ఆసక్తి కనబరుస్తున్నారు. కొత్త కొత్త ఆలోచనలతో సరికొత్త డిజైనింగ్‌లను రూపొందిస్తున్నారు. వారిని ప్రోత్సహించేదుకు అనేక కంపెనీలు వేదికలను కల్పిస్తున్నాయి. మనదేశంలో పరిశిలిస్తే తగ ఐదేళ్లలో మునుపెన్నడూ లేని విధంగా అత్యధిక సంఖ్యలో డిజైనింగ్ రంగంలోకి ప్రవేశించారు. ప్రవేశిస్తునే ఉన్నారు. అలా కొత్తగా ఈ రంగంలోకి అడుగుపెట్టిన యువ డిజైనర్లను ప్రోత్సహించేందుకు హాంగ్‌కాంగ్ దేశంలో 'యంగ్‌ఫ్యాషన్ డిజైనర్ కాన్టెస్ట్' ను నిర్వహించారు. ఈ ఫ్యాషన్ వీక్‌కు చాలా మంది యంగ్ డిజైనర్స్ పాల్గొని తమ డిజైన్లను ప్రదర్శించారు. అందులో భాగంగా కొంతమంది డిజైనర్స్ తమ దుస్తులను ధరించిన మోడల్స్‌ను కొత్త అవతారంలో అలంకరణచేసి ర్యాంప్‌పై నడిపించారు. అలా వారు విభిన్న అవతారాలతో ర్యాంప్ హొయలొలికిస్తుంటే ప్రేక్షకులు మాత్రం ఇది 'అవతార్' స్టయిల్ ఫ్యాషన్‌వీక్‌లా ఉంది అంటూ చెప్పుకోసాగారు. ఈ ఫ్యాషన్ వీక్‌లో జానస్ లక్, మౌంటెయిన్ యామ్, అంకిచియాంగ్, చాల్వీ చాయ్, టింబిలో వంటి అనేక మంది యంగ్‌స్టర్ డిజైనర్లు ఇందులో పాల్గొని తమ డిజైన్‌చేసిన కలెక్షన్‌లను ప్రదర్శించారు.